# సంతానలక్ష్మి

సంజీవిపేట పంచాయతీ ఆఫీసు ముందరి వరండాలోని గోడమీద ఒ బొమ్మ హఠాత్తుగా మాయమైంది. కుటుంబ నియంత్రణ ఉద్దేశం ప్రభుత్వం ప్రచురించిన ఒక వ్యంగ్య చిత్రం అది. అందులోని రెండ దృశ్యాలూ రెండు రకాల కుటుంబాలవి. మొదటి కుటుంబంలో కనిపించే పరిమితమైన సంతానం, పరిపూర్ణ సౌభాగ్యం. రెండవదానిలో పొడగట్టే సంతానబాహుళ్యం, దారిద్ర్యం, అశాంతి।

అదృశ్యమైపోయిన ఆ చిత్రం అనుకోకుండా ఒకనాడు పంచాయి ప్రెసిడెంటు సుందరమూర్తికి ఒకానొక మిత్రుని ఇంట ప్రత్యక్షమైంది సుందరమూర్తి మొదటి క్షణం ఆశ్చర్యపడినా, రెండవ క్షణంలోనే ఎందుక తనలో తాను నవ్వుకున్నాడు.

*　　*　　*

మాయమైన చిత్రం ఆచూకీ తెలిసిపోవడంతో—ప్రారంభమైన క ముగిసినట్టేగానీ, ఆ చిత్రం వున్న చోటినుంచి వుండవలసిన చోటికి ఎగి పడడం అసలు కథకే నాంది కాగలిగింది.

తపాలా బిళ్ళలు, నాణేలు, పక్షుల ఈకలు మొదలైనవి సేకరించడ కొందరికి సరదా. కనిపించిన బొమ్మనల్లా తన స్వంతం చేసుకుని, వాటి తన ఇంటి తలుపులమీద, గోడలమీద అతికించడమే హాబీగా గల కు వాడొకడు సంజీవిపేటలో వున్నాడు. కాళ్ళులేక పంచాయితీ ఆఫీసు గోడ అంటిపెట్టుకుని వుండిపోయిన వ్యంగ్య చిత్రానికి కాళ్ళిచ్చి నడిపించినవా

కుర్రవాడే! ఆ చిత్రంయొక్క పిసలైన ప్రయోజనం వాడికి తెలియక
ేవచ్చుగానీ, అది మకాము చేయవలసిన చోటు మాత్రం వాడి ఇల్లే!

ఆ కుర్రవాడి తండ్రి పేరు నిత్యానందం! ఈ పేరొక్కటి మినహా
ఇస్తే—వ్యంగ్య చిత్రంలోని రెండవ దృశ్యంలో కనిపించే గృహస్థే ఈతడు!

రోదసీలోని శూన్యాన్ని కొలవడం తేలికైన పని కాదు. నిత్యానందం
స్తిపాస్తుల్ని అంచనా వేయాలనుకోడం శూన్యాన్ని కొలవడమే! అతని
స్తివలన ప్రయోజనం అతనిది కాదనుకుంటే—పన్నెండువేల ఎనిమిది
ందల కిలోమీటర్ల వ్యాసంగల ఈ భూగోళము, అందులో నిక్షిప్తమైయున్న
న్నిధులు యావత్తూ అతనివేనని చెప్పుకోవచ్చు. ఇక లాభమైనా, నష్ట
నా—అతనికి ప్రయోజనాన్నిచ్చే ఆస్తిపాస్తులేవంటే—మొదటిది ఇరువ
ండ్ల సర్వీసుతో, ప్రతి మాసం వంద రూపాయలు కళ్ళజూపించే హైయర్
ేడ్ మేష్టరీ!....ఉన్నదానితో తృప్తిపడడం, దురాశకు దూరంగా వుండడం
త్యానందం స్వభావాలు. అవే లేకపోతే ప్రతి ఇరవైనాలుగు గంటలకూ
క బంగారు గ్రుడ్డు పెట్టే బాతు నొకదాన్ని ఇమ్మని అతడు భగవంతుణ్ణి
ార్థించేవాడు. అతడు కోరకపోయినా భగవంతుడు ఆ బాతునే ఇచ్చి
ంటే బావుండేది. కాని అందుకు మారుగా ప్రతి ఇరవైనాలుగు మాసాలకు
క బంగారంవంటి బిడ్డను అతని చేతుల కందించే సతీమణిని ప్రసాదించాడు.
మె అతని రెండవ ఆస్తి!

....ఎర్రగా, బుర్రగా వుండి. ముద్దుగొలిపే కుర్రవానికి ముసలమ్మలు
ట్టిన పేరు—'బంగారుకొండ'!....అటువంటి కొండలు నిత్యానందానికి
కున్నాయి. ఈ ఏడుకొండలూ అతని మూడవ ఆస్తి! ఈ ఆస్తి పెరుగు
రకు అంతం ఎక్కడో!

సంసారసాగరంలో ఎన్ని కల్లోలాలున్నా, జీవిత నౌకాభారం మిక్కు
ంగా వున్నా—ఆ దుర్భర పరిస్థితుల ఝంఝామారుతాన్ని మందపీచికా
ాయంగా యెంచి, ఆశకు అంకురాలు వేసుకునే గుండెనిబ్బరం నిత్యానందం

దంపతులకే చెల్లను. జీవితంలోని వడగండ్లు ఆ యిరువురి సౌందర్యాన్ని ఆరోగ్యాన్ని మాత్రం చెరచివేయలేకపోయాయి. వారి బిడ్డలకు కూడ వ్యః హారంలో వున్న ఉపమానాలు అనేకం! వారు దొండపండ్లు! కలకంఠ పలుకులు? మన్మథ మొలకలు! విత్తు మంచిది. క్షేత్రం సారవంతమయినదీ అయినపుడు ఫలితం ఎందుకు మంచిది కాకుండాపోతుంది? ...దారిద్ర్యం నివాసం యేర్పరుచుకున్న ఆ యింట జీవించేవి జీవచ్ఛవాలు కాకపోవడానికి కారణం—భవిష్యత్తును గూర్చిన భయాన్ని బయటికి నెట్టివేయడమేకాదు భవిష్యత్తును చూచి ఆశలు నింపుకోవడం కూడా!

'మీ ధైర్యాన్ని ఏమనాలో తోచడంలేదే తల్లీ! ఇందరు పిల్లలై పోయినా—మీ వయస్సులు, మనస్సులు మాత్రం ఇంకా పందిట్లోనే వున్నాయి. ఉన్న పిల్లల్ని గడ్డకెక్కించడమెలాగా అన్న దిగులైనా లేదు. మాకేమో అంతో ఇంతో వుంది కూడ, ఇద్దరు బిడ్డలకే ఆపదమొక్కులవాడు కనబడుతున్నాడు' అని ఎప్పుడయినా పొరుగింటి పుల్లమ్మ అంటే—నిత్యా నందం భార్య యిచ్చే సమాధానం యిది: 'ఏమీ లేదని దిగులుపడి కూర్చుంటే మాత్రం లేనిది వస్తుందా? నారు పోసినవాడు నీరు పోయకుండా పోడు. మా అన్యోన్యమే మాకు అద్దాలమేడ! మా పిల్లలే మాకు సిరులు, సంపదలు!' ఆమె అక్షరాలా నమ్మి ఆచరణలో పెడుతున్న సిద్ధాంతమే ఇది.

ఒకనాటి రాత్రి—

నిత్యానందం యింట్లో కోలాహలం పూర్తిగా అణగిపోయింది. అంతవరకూ తల్లి తర్వాత తల్లిలాగా తమ్ముళ్ళ మధ్య నలిగి విసిగి వేసారి నేలకొరిగిపోయిన పెద్దమ్మాయి రాధ ఏదో తీయని కలలో కాబోలు ఈ నరక కూపంనుంచి స్వర్గానికి తేలిపోతున్నది. మార్కెట్లో రాసిపోసిన చిలగడ దుంపల్లా నిత్యానందం సంతానమంతా ఒకరిపైన ఒకరు అడ్డదిడ్డంగా పడి పోయి, ప్రశాంతంగా నిద్రపోతున్నారు. ఆ యింటి గోడలే దుస్తులుగా గల ఆఖరి యిద్దరు పిల్లలు ఆ రాసిలో రెండు బంగాళాదుంపల్లా ప్రకా శిస్తున్నారు.

'ఏమండీ! మన బుజ్జిగాడు ఏమన్నాడో విన్నారా? వాడు పెద్ద 'దయ్యాక, నాకు నాలుగు పేటల బంగారు గొలుసు. మీకు నడుముకు ట్టి కొనిపెడతాడట!' అంటూ నవ్వింది భార్య. నిత్యానందంతోబాటు లమీద నడుం వాల్చి.

ఆలోచనా నిమగ్నుడై వున్న నిత్యానందంనుంచి ఆమెకు సమాధాన ంమీ రాలేదు. 'సుబ్బిగాడు ఏమన్నాడని అడగరేం?....వాడట, తాను పెద్ద 'దయ్యాక ఒక బంగళా కొంటాడట. పెళ్ళిచేసుకుని, తన పెళ్లాన్ని కోడీలు, కారాలు, మైసూరుపాకాలు, లడ్లు అన్నీ చేసిపెట్టమని ఆశతీరా ంటాడట. కావాలంటే మనకూ యిస్తాడట....' అంటూ బిగ్గరగా నవ్వింది మె.

'పెద్దవాడు ఏమన్నాడో కూడా విన్నానులేవే!....' అన్నాడు నిత్యా ందం. ఆమె మౌనంగా వుండిపోయింది. ఇంతకూ పెద్దవాడు అన్న మంటే—పెళ్ళిచేసుకుంటే పిల్లలు పుడతారు. వారికి సరైన తిండి ండదు బట్టలుండవు. కలవారి పిల్లలకు లేని మనోవికారం వారికి ంటుంది....కనుక తాను అసలు పెళ్ళేచేసుకోడట!....

'లక్ష్మి!' అన్నాడు నిత్యానందం.

'ఏమండీ!'

'ఈ పిల్లల్ని గురించి ఒక్కసారి ఆలోచిస్తే—బ్రతుకే అయో యంగా కనిపిస్తుంది. చాలని జీతం! తీరని అప్పులు. ఆస్తి అంటావా స్తి! వీళ్ళను కాపాడి కడతేర్చడమెలాగో బోధపడడంలేదు.' అన్నాడు త్యానందం భారంగా.

కొంతసేపు తర్వాత. 'మీకో సంగతి చెప్పనా?' అన్నది లక్ష్మి.

'చెప్పు!'

'ఊహూఁ!'

'పోనీలే!'

లక్ష్మి గుప్పున దీపం ఆర్పి. చీకటిముసుగులో తన సిగ్గు ముఖాన్ని దాచుకుని, అతని చెవిలో ఏదో వూదింది. అతడు విన్నది—ఈతిబాధల నుండి బయటికీడ్చి రక్షించే పంచాక్షరీ మంత్రం కాదు! ఇంతవరకూ తన మనస్సులో మెదులుతూ వుండిన సమస్యను పరిష్కరించడానికి కావలసిన 'కాంచనాన్ని' లభింపజేసే రహస్యమూ కాదు. కేవలం అదొక కబురు అందునా విపరీతమైనది! అతని సమస్యను మరీ బలపరిచేది. లక్ష్మి అష్టమ గర్భాన్ని ధరించింది!

....నెలలు గడిచిపోతున్నాయి. పుట్టబోయే శిశువును గూర్చిన వింత వింత ఊహలతో ఆ దంపతులు ఆనందంగానే వుంటున్నారు. అలనాడు దేవకీ దేవి అష్టమగర్భంలో శ్రీకృష్ణపరమాత్ముడు అవతరించాడు. నేడు లక్ష్మి అష్టమగర్భంలో 'కృష్ణమూర్తి' ప్రభవించబోతున్నాడు! ఇదీ వారి సంబరానికి కారణం.

నిత్యానందం, సుందరమూర్తి చిరపరిచితులు, మిత్రులు. కాలక్షేపం కోసం వారిరువురూ తరచుగా ఎవరి యింటనో ఒకరింట కలుసుకుంటూ వుండడం పరిపాటి. మాయమైపోయిన వ్యంగ్య చిత్రం తనకు నిత్యానందం యింట పునర్దర్శనం యిచ్చినవేళ సుందరమూర్తి తనలో తానే ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ—'ఇది యిక్కడికెలా వచ్చింది?' అన్నాడు.

'ఎవరో మా వాళ్ళ పనేలే యిది!' అన్నాడు నిత్యానందం.

'ఎలా వస్తేనేం? రావలసిన చోటికే వచ్చింది. ఏమండీ మేష్టారూ! ఈమారు పుట్టబోయేది ఎనిమిదో నెంబర్ కదూ?'

'సలక్షణమైన పేరే వుండగా నెంబరంటారేమిటీ? అష్టమగర్భ సంజాతుడు. కృష్ణమూర్తి!' అన్నాడు నిత్యానందం.

'కృష్ణమూర్తి అని ఎలా చెప్పగలరు? కృష్ణవేణి పుట్టవచ్చుగా?'

'అలా ఎంతమాత్రం జరగదు. ఈసారి కూడా మగపిల్లవాడే!' అన్నాడు నిత్యానందం ఘంటాపథంగా.

'అయితే సరే! పందెం కాయండి! ఈసారి మీకు పుట్టబోయేది
కపిల్ల అంటాను నేను.' అంటూ సవాలు విసిరాడు సుందరమూర్తి.

'అలాగే! వెనకాడతాననుకున్నారేమిటీ? ఒక్కొక్క రూపాయి
ందెం!...'

అప్పటికి ప్రొద్దుపోయింది. సుందరమూర్తి కులాసా కబుర్లు కట్టి
ట్టి, యింటికి బయలుదేరాడు.

... సుందరమూర్తికి కావలసినంత ఆస్తీ, డబ్బు, పలుకుబడీ అన్నీ
న్నాయి. పదిమందిని పోషించగల శక్తి వున్నది. అన్నీ వున్నా అతనికి
విదొక్కటే! సంతానం! వివాహమై దాదాపు ఇరవై సంవత్సరాలవుతున్నా
తని భార్య కడుపున ఒక్క కాయ అయినా కాయలేదు. అతనిని పీడించే
టు అదొక్కటే!

నిత్యానందం కుటుంబాన్ని చూస్తే సుందరమూర్తికి ఒకవైపు జాలీ,
రొకవైపు అసూయ కలుగుతూ ఉంటాయి. చిప్పలోన పడిన చినుకు
ుత్యమవుతుంది. నీటబడిన చినుకు నీటగలసిపోతుంది. సంతానాన్ని
నుకులతో పోల్చితే, నిత్యానందం సంసారాన్ని మహార్ణవంతో పోల్చాలి.
ందులో అన్ని చినుకులుపడి భవిష్యత్తును కోల్పోతూవుంటే, ముత్తెపు
ప్పవంటి తన బ్రతుకులో ఒక చినుకైనా వచ్చి పడదేమి? .... ఇంటి
మెట్లెక్కుతూ సుందరమూర్తి భారంగా నిట్టూర్చాడు.

* * *

దుస్సహమైన పరిస్థితులలో నిత్యానందం భార్యకు తొమ్మిది నెలలు
ండేయి. బాకీలు ఎక్కడివక్కడ నిలిచిపోగా, ఋణదాతల తొందర
క్కువై పోయింది. అవసరాలు, వాటికి అనుబంధంగా ఖర్చులూ పెరిగి
ోయాయి. వచ్చే జీతం అసలు చాలడమేలేదు. వస్తుందనుకున్న ఇంక్రి
మెంట్లు బకాయి యింకా రాలేదు. ఎక్కడైనా క్రొత్తగా అప్పుచేద్దామంటే
ంజీవిపేటలోని ప్రతి ఒక్కడూ నిత్యానందానికి కాస్తోకూస్తో అప్పిచ్చి

ఆశ వదులుకున్నవాడే! 'భారం దేవుడిది!' అనేశాడు నిత్యానందం.

గ్రామాంతరంలో తన అన్నగారింట వున్న అతని తల్లి, ప్రసవానికి నాలుగు రోజులు ముందుగానే వచ్చేసింది.

....లక్ష్మి పురిటి నొప్పులతో బాధపడుతున్నది. బయట అరుగు మీద పిల్లలందరూ కునికిపాట్లు పడుతున్నారు. వరండాలో నిత్యానందం చెమటలు గ్రక్కుతున్న శరీరంతో కాలుగాలిన పిల్లిలా తిరుగుతున్నాడు. లోపలినుంచి యెటువంటి వార్త వస్తుందోనన్న ఆందోళన! తాను ఎదుర్కోవలసిన అవాంతరం ఏమి వూడిపడుతుందోనన్న భయభ్రాంతులు! లోపల నుంచి హఠాత్తుగా 'క్యారు క్యారు'మంటూ అరపులు వినరావడంతో నిత్యానందం ముఖంలో ఆనందచంద్రికలు వెల్లివిరిశాయి. కొన్ని క్షణాల తర్వాత మంత్రసాని బయటకువచ్చి. 'పరమపద సోపానపటంలోలాగా నిచ్చెనలే ఎక్కేస్తున్నారేమిటండీ మీరు!' అంటూ నవ్వి లోనికి వెళ్ళిపోయింది.

తెల్లవారిన పిదప నిత్యానందానికి లోనికి ప్రవేశం లభించింది. లోపలికి వెళ్ళినవాడు మూర్తీభవించిన ఆనందంలా విసురుగా బయటికి వచ్చాడు. ఆ ఆనందం అతన్ని సుందరమూర్తి ఇంటివరకు విసరివేసింది.

'సుందరమూర్తిగారూ! మీకు ధరావతుకూడా పోయింది. ఘోరంగా చిత్తైపోయారు. గెలుపు నాదే!' అన్నాడు— ఆనకట్ట తలుపుల్ని సైతం తుత్తునియలుచేసి ముందుకు విరుచుకుపడే నదీప్రవాహంలా.

'ఏమిటి? ఏమైంది?' అన్నాడు సుందరమూర్తి. దావాపు ఫలితాన్ని ఊహించుకుంటూ.

'మీరు నా కిప్పుడు రెండు రూపాయలిచ్చుకోవాలి!'

'రెండు రూపాయలా!' అన్నాడు సుందరమూర్తి ఆశ్చర్యంగా.

'కాదామరి? కవలలు! ఇద్దరూ మగపిల్లలే!'

అతనిని అభినందలతో ముంచెత్తివేశాడు సుందరమూర్తి. రెండు రూపాయినాణేలు తీసి, అతని జేబులో ఉంచాడు. 'వస్తాను!....' అంటూ

ుడిగాలిలా వెళ్ళిపోయాడు నిత్యానందం.

సుందరమూర్తికి ఇంచుక అసూయ కల్గింది. అంతర్గతంగా వున్న ువేదన విజృంభించింది. పిల్లల్ని కనే కళలో క్రొత్త ప్రయోగాలు ప్రారం ిస్తున్నాడేమిటీ ఈ నిత్యానందం?....భగవంతు డెంత పక్షపాతి! నిత్యానందా ుకి కేటాయించిన సంతానంలోనుండి తనకు ఒక్కటంటే ఒక్కటి మాత్రం కేటాయించరాదూ?....కుర్చీలో స్థాణువులా కూర్చుండిపోయాడు అతడు.

నిత్యానందం తెచ్చిన వార్త కారణంగా సుందరమూర్తి మనసులో ెలరేగిన కల్లోలాన్ని గ్రహించారు రాధాకృష్ణయ్యగారు మొదటిచూపుతోనే. ుయనను వేదాంతి అని చెప్పవచ్చు. అతని మస్తకం వేదాంతసారాన్ని ాచుకొన్న పుస్తకం! అవసరం ఏర్పడితేనే తప్ప ఆ పుస్తకం తెరువ ుడదు.

'నాయనా సుందరం! భగవంతుడే - 'లేదు' అన్నప్పుడు, లేనిదాని ోసం బాధపడటం ఎందుకు? పుత్రులు లేరనికదా నీ బాధ?.... సరే నీ ప్పుడొక కొడుకు పుట్టాడనే అనుకో! నీ సంతోషానికి అవధి వుండదు. ావి, ఆ సంతోషం చాటున దాగివున్న సంతాపాన్ని గూర్చి నీవు మరచి ోతున్నావు. ఈరోజు పుట్టినవాడు రేపు చస్తాడు. 'ఆ చచ్చే కొడుకు నాకూ ుకడు లే'డనేనా నీ పరితాపం?....నీ పుత్రుడికి చావు వుండకూడదనుకుంటే ుకసలు సంతానమే వద్దు!'

తండ్రి మాటలకు నివ్వెరపోయాడు సుందరమూర్తి.

* * *

నిత్యానందం, ఇంటికి వచ్చాడు. మంత్రసాని డబ్బుకోసం కాచుకొని ూర్చున్నది. 'నీ మేలు మరిచిపోలేనమ్మా! ఏం చేయమంటావు? చేతిలో ూకలులేవు. వారంరోజుల్లో జీతం వస్తుంది. తీసుకుందువుగానీ!' అంటూ ుచ్చజెప్పాడు నిత్యానందం. పథ్యము, తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించి ెప్పి, మంత్రసాని వెళ్లిపోయింది.

'ఒరే అబ్బాయీ! యీ పిల్లల కింత గంజి కాచి పొయ్యడానికి

యింట్లో ఒక్క బియ్యపుగింజైనా లేదు. అటు అది పచ్చి బాలెంతరాలు ఎప్పటికి ఏ అవసరం వస్తుందో చెప్పలేము.' ఇవేవీ పట్టించుకోకుండా తామరాకుమీద నీటిబొట్టులా వుండిపోతే ఎలా?' అన్నది ముసలామె.

....మరుక్షణం సంగతి—తర్వాత ఆలోచించుకోవచ్చు. ఈ క్షణం గడిచిపోతే చాలు.... నిత్యానందం జేబులో చేయివేశాడు। గుండె గుభిల్లు మంది. అతని చేతికి తగిలింది రూపాయలు కాదు. జేబుకు వున్న చిల్లి.... విలువ కొంచెమో, అధికమో—అందివచ్చిన సిరి జారిపోతే మనస్సు కెంత బాధ!

ప్రస్తుతం తనకున్న అవసరాలు వాయిదా వేయడానికి వీలులేనివి బాలెంతకు కావలసిన తిండితిప్పలు, మందుమాకులు— పూట గడవని సంసారానికి పూటకూళ్ళు, నామకరణ మహోత్సవానికి కావలసిన సరంజామాలు.... తనకు లభించేవి యివేవీ కావుగానీ, వీటిని గురించిన సమస్యలే। ఈ ఆపదలో ఆదుకోగల మానవుడే తనపాలిట దేవుడు అని భావించి, ఏకాగ్రచిత్తంతో ఎంత వెదికినా ఆ దేవుడు కనిపించలేదు. కనిపించీ కనిపించకుండా వెలిగే ఆశాజ్యోతిలా సుందరమూర్తి మాత్రం అతని బుర్రలో మెదిలాడు.

* * *

మూడు రోజులు గడిచాయి.

నిత్యానందం యిల్లు ఆనందార్ణవమై పోయింది. సాగర రాజును రత్న గర్భుడని అంటారు. నిత్యానందం గృహ సాగరంలో ప్రభవించినవి 'రామలక్ష్మణు'లనే రెండు రత్నాలు. తల్లిదండ్రుల ముద్దులతో, ఏడుగురు అగ్రజుల మురిపెములతో ఆ కవలపిల్లలు రత్నాలులాగానే వెలిగిపోతున్నారు ఊరిలోని యిల్లాండ్ర పాదధూళితో ఆ యిల్లు నిండిపోయింది.

'సంపంగి మొగ్గలు!' అన్నది ఒక యింతి.

'రాలిపడిన చుక్కలు!' అన్నది మరొక వనిత.

'పంచదార ముక్కలు!' అన్నది ఇంకొక ముదిత.

ఇలా అందరి మాటలను ఏరి కూర్చితే 'సౌందర్యోపమాన పదకో

ష్టి' అనే గ్రంథమే తయారౌతుంది. చూడడానికి వచ్చిన ఒక వేలెడు
ర్రది కూడ— 'అచ్చం ఒక్క తల్లి పిల్లల్లా వున్నారమ్మా యిద్దరూ!'
ంటూ ముక్కున వేలేసుకొన్నది.

'ఒరే తువ్వాయిలూ! మా యింటికొస్తారా? పెంచుకుంటాంగానీ!'
న్నది సుందరమూర్తి భార్య గారాలు పోస్తూ.

'ఏమిటేమిటీ? అంతపనే! నా చిట్టి నాన్నల్ని విడిచి నేను ఒక్క
క్షణం వుండగలనేమిటీ?' అంటూ లక్ష్మి యిద్దరు పాపల్నీ ముద్దులతో
ంపేసింది.

ఆ ఉత్సాహమే ఆమెకు ఆహారంలా పనిచేస్తున్నది. నిజానికి—ఆమె
సం ఉద్దేశింపబడిన రొట్టెలు, పాలు, మొదలైనవన్నీ చాలవరకు– మిగిలిన
ల్ల ఉదరాల్లోనే జీర్ణమైపోతున్నాయి.

రాముడు, లక్ష్మణుడు మాత్రం వారి సుఖదుఃఖాల్లో ఏ మాత్రం పాలు
ంచుకోక, నవ్వులేడుపులు ఏవీ లేక నిశ్చలంగా వుండిపోతున్నారు.

నాలుగోరోజు ఉదయం సుమారు పదికావస్తోంది. ఇద్దరు పాపలు
ండు ఊయలల్లో నిద్రపోతున్నారు. లక్ష్మి బద్ధకంగా శయనావస్థలోనే
ండిపోయింది. ముసలావిడ మధ్యాహ్నం కూరకు ఆకో, అలమో కోసుకు
వడానికి అలా చేలలోకి వెళ్ళింది. పెద్దమ్మాయి రాధ తమ్ముళ్ళందరికీ చల్ది
న్నం పెట్టి బడికి పంపించింది. ఉన్న అర పడి బియ్యాన్ని కడిగి అన్నం
చ్చిపెట్టింది. స్కూలు ఫైనల్ చదివే పెద్దతమ్ముడు వేణు- 'నాకు అన్నం
ష్టు!' అంటూ కంచం ముందర పెట్టుకొని కూర్చున్నాడు. రాధకు ఒళ్ళంతా
ండింది. 'నీ కోసమేలే. పాపం! చద్దితాగావుగా, ఇక బడికి వెళ్ళి
ధ్యాహ్నం రా!' అంది యీసడింపుగా.

'అది చద్దేనా? గ్లాసెడు కూటినీళ్ళుపోసియిచ్చి, చద్ది అంటావా?'

'నాకు అదికూడా లేదే!!' అంది రాధ.

'నీకేం? నువ్వెప్పుడైనా తినొచ్చు, నేనిప్పుడు బడికెళ్తే మళ్ళీ ఒంటి

గంట వరకు రావడానికి వీలులేదు. అంతవరకూ నే నుండలేను. కా
అన్నంపెట్టు!'

'అది నీకు కాదు. దయచెయ్!'

'అయితే, పెట్టవా?'

ఈ వాద ప్రతివాదాలంతా వింటూవున్న లక్ష్మి 'పోనీలేవే! ముం
వాడికి పెట్టేసెయ్. కడుపు చించుకోనీ, దరిద్రపు వెధవ!' అంటూ
పెట్టింది.

'నువ్వు ఊరుకోవే అమ్మా! వాడికేం? పెడితే వద్దంటాడా? బకాసు
డిలా తింటాడు!'

'ఇదిగో, ఆఖరుసారి అడగుతున్నాను. పెడతావా.... పెట్టవా?'

'ఒరే బుద్ధిలేని గాడిదా? అది కాస్తా నువ్వు తినేస్తే, ఆ బాలింతర
గతి ఏం కావాలి? దాని బిడ్డల గతేం కావాలి?' అంటూ ఇల్లెగిరిపోయే
అరిచింది రాధ.

'అయితే నేను మాత్రం బిడ్డకాదా?' అంటూ కోపంగా పై
లేచాడు వేణు. వాకిట వచ్చి నిలబడి 'ఉయ్యాలలో బిడ్డలు ఊడిపోవాలి!' అ
తీవ్రంగా శపించి, విసురుగా వెళ్ళిపోయాడు.

యీ మాటలు విన్న మాతృ హృదయం చిత్రహింసకు గురై నం
బాధపడింది. ఆ మాటలు ఆమె చెవులలో గింగురుమంటూ వుంటే వాడిపై
కోపం నిప్పులా రాజుకొని, గుండె భగభగలాడిపోయింది. 'రాక్షసుడు! ఎం
మాటన్నాడు! వాడికి యెట్లా నోరాడింది? మధ్యాహ్నం రానీ, దవడ ఊ
గొడతాను. పుస్తకాలూ, బట్టలూ లాక్కొని బయటికి గెంటేస్తాను. కిరా
కపు వెధవ!' అంటూ త్రాచుపాములా బుసలుకొట్టింది.

ఆమెలో భయం ఆవరించింది. అసలే యీ పిల్లలవి బలహీనమై
శరీరాలు. అందుకు తోడు కడుపునిండా పాలైనా త్రాగలేక పోతున్నార
కదలరు, మెదలరు, గొంతెత్తి ఏడవరు.... వేణు అన్న మాటలతో ఆ
ఆలోచనలు ఈ విధంగా సాగిపోయాయి.

గంట గడిచిన తర్వాత ఒక ఉయ్యాలలోంచి వున్నట్లుం
అన్న చప్పుడు వినిపించింది. రాధ రాముడి ఉయ్యాలదగ్గ
తొంగిచూచింది. వాడి శ్వాస ఆగిపోయింది. మెడ వ్రేలాడుతో
చల్లబడిపోయింది. 'అమ్మా! బిడ్డ... బిడ్డ....' అంటూ గాభరా
మొదలుపెట్టింది రాధ. లక్ష్మి పరుగెత్తుకువెళ్ళి, ఆ బిడ్డను పైకితీసు
కదుముకొన్నది. 'అయ్యో! నా బిడ్డలకేం ప్రమాదం వచ్చిపడింద
నాలుక వెధవ, ప్రొద్దున లేచి తిట్టిపోయాడు....' అంటూ శోక
భించింది.

మరికొంతసేపటికి రెండోవాడు కలుక్కున కా స్త
కక్కాడు. నిత్యానందం ఇల్లు ఆక్రందనలతో నిండిపోయింది.
వార్త విని నిత్యానందం, పిల్లలు, ముసలమ్మ అందరూ వచ్చి వ
కానీ, వేణుమాత్రం గృహ పరిసరాలకైనా రాలేదు. వా
చాలలేదు.

ఇద్దరు పిల్లలూ మరికొంత నెత్తురుకక్కారు. ఒకడు నీ
మరొకడు తెల్లగా మారిపోతున్నాడు. శ్వాసక్రియ నిరాటంకం
లేదు. పాలు త్రాగించబోతే కక్కివేస్తున్నారు. మంత్రసాని
శరీరాలకు యేదో నూనె రాచింది. 'చెప్పమ్మా! నా బిడ్డలు
కదూ?.... ఔననవేం?.... నా బిడ్డలు....' అంటూ గగ్గోలు ప
లక్ష్మి. మంత్రసాని ఏమీ చెప్పలేదు.

* * *

బాలనాగమ్మ కథలో—లక్ష్మీదేవమ్మ ఎన్ని మామిడిప
ఆమెకు ఏడే దక్కాయి. నిత్యానందం భార్య విషయంలోనూ అ
ఆ సాయంకాలం— నిత్యానందం పిల్లలిద్దరూ పోయారన్న
సుందరమూర్తి విస్మయచకితుడైనాడు. తన తండ్రి అన్నమా

వచ్చాయి అతనికి. పాపం, నిత్యానందం దంపతులు పుత్రోదయానికి యెంత ఉప్పొంగిపోయారో. పుత్రాస్తమయవేళ అంతకు పదిరెట్లు కృంగిపోయి వుంటారు. అబ్బ! ఎంతటి హృదయాఘాతం అది! కొడుకు పోయాడన్న విచారంకంటే కొడుకు లేడన్న విచారమే మేలుకదా?.... అనుకున్నాడు సుందరమూర్తి.

* * *

లోపల లక్ష్మి రోదనమూ, బయట గాలివాన ఉధృతమూ ఒకదాని రొదతో ఒకటి పెనవేసుకుపోయాయి. వానగాలి యింటిలోపలికి కూడా చొచ్చుకొని వచ్చి, కరుణారహితమైన అట్టహాసాలు చేసి బయటకు వెళ్ళిపోతున్నది.

'....అయ్యో! నా కడుపుమంట, ఎలా చల్లారుతుంది? నా రామలక్ష్మణులు యెక్కడున్నారు? నా ఆశలన్నీ మట్టిపాలుచేసి వెళ్ళిపోయారే! ఇద్దరూ ఒక్కసారిగా మాయమైపోతారని నేననుకోలేదే.' ఏడుస్తున్నది లక్ష్మి. నిత్యానందం-చాటుగా కన్నీటిద్వారా తన ఆవేదనను కొంత ఉపశమింపజేసుకుని. లేని చిత్తస్థైర్యాన్ని ప్రదర్శిస్తూ ఆమెను ఓదార్చుతున్నాడు. 'ఊరుకో లక్ష్మీ!....దేవుడు యిచ్చినట్టే యిచ్చి లాక్కున్నాడు. మనకు ప్రాప్తిలేదు. ఊరుకో! ధైర్యంగా వుండు. దేవుడు కనికరిస్తే ఆ పిల్లలు మళ్ళీ పుట్టకపోరు!'

ఉన్న పిల్లలు జీర్ణవస్త్రాలతో, ఆకలితో, ఆవేదనతో నేల కంటుకుపోయి వున్నారు!!!

....ఆ దృశ్యం చూచి, నిత్యానందం మాటలు విని, గోడమీది వ్యగ్యం చిత్రం ఏమనుకున్నదో ఏమో.... జోరుగా వీచిన గాలి విసురుకు రివ్వున ఎగిరి బయటపడిపోయింది. ★